క్లుప్తంగా

పల్లెల్లో మోడ్రన్ హరిదాసులు



పూలపల్లిలో ఆడియో పాటలతో మోటార్‌సైకిల్‌పై తిరుగుతున్న మోడ్రన్ హరిదాసు

పాలకొల్లు అర్బన్: ధనుర్మాసంలో ఇంటింటికీ వచ్చే హరిదాసుల ట్రెండు మార్చారు. దశాబ్ద కాలం వెనక్కి వెళితే హరిదాసులు హరినామ సంకీర్తనలు స్వయంగా పాడుతూ కాలి నడకన ఇంటింటికీ తిరిగేవారు. కాలం మారింది. పరిస్థితులు మారాయి. ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో హరిదాసులు కూడా పరిస్థితులకు అనుగుణంగా అప్‌డేట్ అయ్యారు. కాలినడకకు బదులుగా మోటార్ సైకిల్‌పై తిరుగుతున్నారు. నోటితో పాడాల్సిన హరినామ సంకీర్తనలను ఆడియో మైక్ ద్వారా వినిపిస్తున్నారు. హరిదాసులు చేతిలో చిడతలు కరువయ్యాయి. కాలానుగుణంగా తాము కూడా మారామని హరిదాసు నారాయణ తెలిపారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు



పాతపాడు-వారతిప్ప జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న పోటీలు

మొగల్తూరు: జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముత్యాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మొత్తం 12 జట్లు పాల్గొనగా రెండోరోజు గురువారం ఆరు జట్ల మధ్య పోటీలు జరిగాయని పోటీల నిర్వాహకులు రాష్ట్ర వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణ చంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లాటి రామారావు, కర్రి వీరాస్వామి, రేవు రాంబాబు, దొంగ యుగందర్, సాదనాల రాము, దొంగ కృష్ణ, బర్రి సామోరు, తిరుమాని పెద్దిరాజు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక



జిన్నూరు జెడ్పీ హైస్కూల్ 1997-98 బ్యాచ్ విద్యార్థులు

పోడూరు: జిన్నూరు ఏఎస్ఆర్ జెడ్పీహైస్కూల్లో 1997–98 బ్యాచ్ విద్యార్థులు గురువారం కలిశారు. వారంతా 25ఏళ్ల తరువాత ఒకరినొకరు కుటుంబ సమేతంగా కలుసుకోవడంతో ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. వివిధ వినోద కార్యక్రమాలతో ఆనందోత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన చిన్ననాటి గురువులందరినీ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

సందేశాత్మక చిత్రాలు నిర్మించాలి



సాయి శరణంబాబా శరణం లఘుచిత్ర పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సందేశాత్మక లఘు చిత్రాలు నిర్మించాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంట భవ్యభారతిలో శ్రీ కోట సత్యాంబిక ఆర్ట్ క్రియేషన్ పతాకంపై మొనవర్తి శ్రీనివాస్ కథ స్క్రీన్ ప్లే దర్శకత్వంలో నిర్మించిన ఆధ్యాత్మిక లఘు చిత్రం శ్రీసాయి చరణం.. బాబా శరణం చిత్రాన్ని ఆత్మీయ గోదావరి యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేయడంతో పాటు పోస్టరు ఆవిష్కరించారు. భవ్యభారతి స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ కొలిశెట్టి తాతారావు, నటుడు సత్యనారాయణ అల్ఫా స్కూల్ కరస్పాండెంట్ సీహెచ్ రాము, పి.సత్యనారాయణ, బొక్కా గోపి, గ్రంథాలయాధికారి కిరణ్ పాల్గొన్నారు.

పేకాడుతున్న ఇద్దరి అరెస్ట్

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రులో గురువారం పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై కె శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.1810 నగదు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వసుధ ఫౌండేషన్ చైర్మన్‌కు సత్కారం

పాలకోడేరు: గరగపర్రులో గురువారం సాయంత్రం వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజుకు పౌర సన్మానాన్ని నిర్వహించారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ గ్రామస్తులు ఈ పౌర సన్మానాన్ని నిర్వహించినట్లు వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్ రాజు తెలిపారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజుని, కార్యదర్శి మంతెన కృష్ణంరాజులను గ్రామస్తులు పూలమాలలతో సత్కరించారు.

గ్రామాల అభివృద్ధికి ముమ్మరంగా నిధులు

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



జిన్నూరులో సీసీ రహదారిని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



కొంతేరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పోడూరు: గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి ముమ్మరంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు జెడ్పీ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. జిన్నూరు గ్రామంలో జెడ్పీ నిధులు, జీజీఎంపీ నిధులు సుమారుగా రూ.1.20 కోట్ల నిధులతో నిర్మించిన పలు సీసీ రహదారులను గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అలాగే పలు సీసీ రహదారుల నిర్మాణానికి, డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సూచించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రెనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సర్పంచ్ జమ్ము బేబీ మహలక్ష్మి, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, ఉపసర్పంచ్ దండు గోపాలకృష్ణంరాజు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు, కార్యదర్శి మీసాల దాన వెంకట నర్సింహులు, గలవిల సత్యనారాయణమూర్తి, సచివాలయ కన్వీనర్లు రెడ్డి అంజిబాబు, నల్లి సత్యానందం, కాటం రామదాసు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని బ్రాడీపేట ప్రజలకు లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలనే ఉద్దేశంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నిర్మించినట్లు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు బ్రాడీపేట 1వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు ఇన్‌చార్జ్ యలకల రంగ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ నాయకులు శంకరావు శ్రీనివాస్, ధనాల శ్రీనివాస్, గొలగాని సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా చేసుకుని పాలన సాగిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. కొంతేరు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గురువారం ఆయన పార్టీ నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలంతా గమనించాలన్నారు. కార్యక్రమంలో కుక్కల రామకృష్ణ, జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, నిమ్మకాయల రామకృష్ణ, పెచ్చెట్టి కృష్ణాజీ, లంక చిరంజీవి, అద్దాల పెద్దిరాజు, సదమళ్ల బాలరాజు, ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎస్ఎం ఫాజిల్

నరసాపురం రూరల్: సాంప్రదాయం పేరుతో సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందేలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలతో చెడు వ్యసనాలకు బానిస కావద్దని నరసాపురం తహసీల్దార్ ఎస్ఎం ఫాజిల్ అన్నారు. గురువారం ఆయన చిట్టవరం సచివాలయ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫాజిల్ మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇప్పటికే రూరల్, అర్బన్ పరిధిలో ఎక్కడైనా కోడి పందేల నిర్వహణ కోసం బరులు ఏర్పాటు చేసినా, ఆడినా సమాచారం అందించాలని, వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలకు సూచించారు. అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇచ్చినా ప్రోత్సహించినా కోడి పుంజుల కాళ్లకు కత్తులు కట్టేవారిని, గతంలో కోడిపందేలు ఆడిన వారిని గుర్తించామన్నారు. పందేల నిర్వహణకు స్థలాన్ని లీజుకిచ్చినట్‌లైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు నక్కా లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృపారాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు



ఆచంట వేమవరంలో గడపగడపకూ మన ప్రభుత్వంలో సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంట వేమవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథరాజు ఇంటింటికీ తిరుగుతూ వారికి అందిన సంక్షేమాన్ని వివరించారు. ప్రజలు విన్నవించుకున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మూడేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని వివరించారు. అదేవిధంగా పథకాలు లబ్ధిదారులు వారి సంక్షేమం కోసం ఎవరినీ పైరవీల కోసం దేవురించాల్సిన పరిస్థితి లేకుండా వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని వివరించారు. సచివాలయాలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్య స్థాపన చేసి దేశంలోనే ఆదర్శ సీఎంగా నిలిచారన్నారు. సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, పెనుగొండ మండల వైఎస్సార్ సీపీ కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి(బాబీ), సొసైటీ అధ్యక్షుడు వీరా వీరభద్రం, వీవర్స్ కార్పొరేషన్ డైరక్టరు అందే నాగ బసవన్న, ఉప సర్పంచ్ కొండేటి సురేష్ బాబు, పార్టీ నాయకులు డీఆర్‌సీ రాజు, మొల్లేటి రామకృష్ణ, మేడిచర్ల పండు, పోశెట్టి లీలా సుబ్బారావు, కొవ్వుల సురేష్, కట్టా సత్యవతి, వైట్ల రాంబాబు, కొడమంచిలి రాజు, రుద్రాక్షల సత్యనారాయణ, గెద్దాడ వరలక్ష్మి, చదలవాడ సామ్యూల్, సదమళ్ల తాతాబ్బాయి, బళ్లారి సాగేశ్వరరావు, వేమవరపు గంగులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అందజేత



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మున్సిపాలిటీకి సంబంధించి మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులతో గురువారం ముదునూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో ముదునూరి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ కుటుంబాన్ని కలిశామన్నారు. ప్రతిపక్షాల కుట్రలు, తప్పుడు ప్రచారాలతో సంక్షేమ పథకాలు కొందరికి తీసేస్తున్నారనే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్‌లు తొలగిస్తున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ఈ విషయంలో ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇక గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఓటైంబాండ్ పెట్టుకుని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాల దిగుబడితో అధిక ఆదాయం



కొడమంచిలిలో పెయ్యి దూడల ఉత్పత్తి పథకంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: మేలుజాతి లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం ద్వారా పెయ్యి దూడలను ఎక్కువ ఉత్పత్తి చేయడంతో పాటు పాలదిగుబడి పెంపొందించుకోవచ్చని డీఎల్‌డీఓ ఏసు రత్నం అన్నారు. గురువారం కొడమంచిలి పశువుల ఆసుపత్రి వద్ద పెయ్యి దూడల ఉత్పత్తిపై పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంచడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు. పశువులకు ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టరు జయకర్ జాన్సన్, విజయశ్రీ, డాక్టర్ ఎల్ ఫణికుమార్, వెన్నపు సరేంద్ర రెడ్డి, మహేష్, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, రైతు సంఘ కమిటీ సభ్యులు మన్నే నాగేశ్వరరావు, ఇంటూరి రామశేఖర్, చిలుకూరి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో..



క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయాన్ని కప్పేసిన మంచు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు పట్టణాన్ని పొగ మంచు కమ్మేస్తుంది. గురువారం ఉదయం 8.30 గంటల వరకూ మంచు కప్పేయడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజ స్తంభం తప్ప గోపురం గాని, ఆలయ శిఖరం గానీ కనిపించ లేదు. చలి తీవ్రత కూడా అధికంగా ఉండడంతో 9 గంటలకు గానీ జనం బయట తిరగలేదు.

మొగల్తూరులో..

మొగల్తూరు: శీతాకాలం ప్రారంభమైన తరువాత మొదటిసారిగా దట్టమైన మంచు కురిసింది. గురువారం వేకువ జాము నుంచి ఉదయం 10 గంటల వరుకు మంచు కురుస్తూనే ఉంది. జాతీయ రహదారిలో భారీగా మంచు కురవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మొగల్తూరు గ్రామంలోనూ దట్టంగా మంచుకురవడంతో ఇటీవలే మామిడి చెట్లకు మందులు పిచికారీ చేయడంతో మామిడి పూత మాడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



మొగల్తూరు జాతీయ రహదారిపై కురుస్తున్న మంచు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



అన్నసమారాధనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ

యలమంచిలి: ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతతను కలగజేస్తుందని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు అన్నారు. కొంతేరు గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు పెచ్చెట్టి కృష్ణాజీ, బొక్కా రామకృష్ణ ప్రసాద్‌లు భక్తులకు అన్నసమారాధన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీతో కలసి పాల్గొన్న శేషుబాబు ముందుగా సాయిబాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారిరువురు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కుక్కల రామకృష్ణ, చెన్ను విజయ్, గంటా వెంకన్న, దేవరపల్లి సత్యనారాయణ, పాలపర్తి కృపానాథ్, కేతా వెంకన్న, కర్రా రాంప్రసాద్, పిన్నంరెడ్డి ప్రసాద్, కటారి ఆంజనేయులు, అద్దాల పెద్దిరాజు, పాలంకి శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు వద్దిపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

పోడూరు: వద్దిపర్రు గ్రామంలో శుక్రవారం ఉదయం 7.00గంటల నుంచి జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు.

ఘనంగా వివేకానందుని జయంతి



వడలిలో ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు గోవర్ధన



నరసాపురంలో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సంఘ నాయకులు

పెనుగొండ: స్వాభిమాన భారత నిర్మాణం చేసి, యువత నా ఆశాజ్యోతిఅని ఎలుగెత్తి చాటి చెప్పిన స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడని పెనుగొండ జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన అన్నారు. గురువారం నెహ్రూ యువకేంద్ర ఆదేశాలతో వడలి స్వామి వివేకానంద యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వడలిలో యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో హైందవి ఫౌండేషన్ అధ్యక్షుడు మన్నవ అశోక్, ఎంపీడీవో డీబీఆర్ కృష్ణంరాజు, ఎంపీటీసీలు రెడ్డి గణేష్, చిటికెన దుర్గాబాబీ, ఎస్బీఐ మేనేజరు వై లీలా పూర్ణిమ, స్వామి వివేకానంద యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూర్, దొడ్డిపట్ల గంగారత్నం పాల్గొన్నారు.

సిద్ధాంతంలో

నవజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్ధాంతం రావిచెట్టు సెంటర్ వద్ద విశ్వవిజేత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతపల్లి గనిరాజు, సంఘ అధ్యక్షుడు చింతాకుల గోపాలకృష్ణ, రాయవరపు జోగేశ్వరరావు, శీలం నాగేశ్వరరావు, మానేపల్లి పురుషోత్తం, కేతా సత్యనారాయణ, పంది బ్రహ్మాజీ, వెలగల వెంకట సత్యనారాయణ, సిహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: వివేకానందుని ఆశయాలు కొనసాగించడానికి ప్రయత్నించాలని పలువురు పేర్కొన్నారు. వీవర్స్ యునైటెడ్‌ఫ్రంట్ ఆధ్వర్యంలో గురువారం 25వవార్డులో స్వామి వివేకానంద 160వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ మాట్లాడుతూ 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించిన వివేకానందుడు రామకృష్ణ పరమహంస శిష్యుడిగా మారిన తరువాత దేశానికి ఎంతోసేవ చేశారని అన్నారు. వివేకానందుడి జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. దేశెట్టి సత్యనారాయణ, బళ్ల ప్రసాద్, బూడిద జోగేశ్వరరావు, పాల్గొన్నారు.

జీవీఎస్‌వీఆర్ఎం పాఠశాలలో

పాలకొల్లు సెంట్రల్: ఉక్కు కండరాలు, ఇనుప నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్తని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో వివేకానంద 161వ జయంతి సందర్భంగా భవానీప్రసాద్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహ్మద్ ముబీనా, కెల్లా పెద్దిరాజు, కడలి రామలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాల్లో సంక్రాంతి సందడి



శ్రీసూర్యా కళాశాల సంక్రాంతి వేడుకల్లో డాన్స్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



ఆచంట భవ్యభారతిలో గోదా దేవి, గౌరమ్మ పూజల్లో చిన్నారులు

నరసాపురం: గంగిరెద్దుల కోలాటం, బుడబుక్కలవారి హడావిడి, నాగళ్లు, ఎడ్లబళ్లు, అందమైన ముగ్గులు ఇలా సంక్రాంతి శోభను ముందు మన ముంగిటకు తెచ్చారు. గురువారం పట్టణంలోని శ్రీసూర్యా విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు వేసి ఒకనాటి పల్లెటూర్లలోని సంక్రాంతి శోభను గుర్తుతెచ్చే విధంగా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ, కౌన్సిలర్లు సోమరాజు దుర్గాభవానీ, కావలి రామసీత పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్ స్కూల్ వద్ద

పాలకొల్లు సెంట్రల్: స్థానిక సుభాష్‌చంద్రబోస్ స్కూల్లో సచివాలయ సిబ్బంది సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గురువారం 4 నుంచి 14వ సచివాలయానికి చెందిన ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీల ఆధ్వర్యంలో ఈ సంబరాలు ఘనంగా ఏర్పాటు చేశారు. బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, భోగి మంటలు, సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వేషధారణలతో సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు ఎస్ ముత్యాలరావు, బాదం శ్రీనివాసరావు, ఏఎస్సైలు ఏసుబాబు పాల్గొన్నారు.

ఆచంటలో..

పెనుగొండ: ఆచంట గ్రామంలోని భవ్యభారతిలో గురువారం సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంబరాలను ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు ప్రారంభించగా, గొబ్బెమ్మలతో రంగవల్లులు, బొమ్మల కొలువు, నారద మహాముని హరిదాసు వేషధారణలతో అలరించారు. సంక్రాంతి విశిష్టతను కరస్పాండెంట్ కొలిశెట్టి వెంకట తాతారావు వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ పండితులు ఘంటసాల పవన్‌కుమార్, మొనవర్తి శ్రీనివాస్, మామూడూరి సుబ్రహ్మణ్యం, పెద్దింటి సీతారామాచార్యులు, దేవిరెడ్డి ప్రసాద కొలిశెట్టి లక్ష్మీ పార్వతి, గహన్ ఆర్కిటెక్ అధినేత కొలిశెట్టి పూర్ణసాయి, బోళ్ల ఝాన్సీ రాణి, సజ్జా తులసి పాల్గొన్నారు.